లాభసాటి వ్యవసాయం టిడిపి తోనే సాధ్యం

తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు 2024 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా మహానాడు వేదికపై ప్రకటించిన మేనిఫెస్టోలో ఆంధ్రప్రదేశ్లోని అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20000 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించడం హర్షనీయం. అందుకుగాను తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో డీ మార్ట్ ఎదురుగా ఉన్న పొలాల నందు నారా చంద్రబాబునాయుడు కి దాన్యాభిషేకం. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ.లాభసాటి వ్యవసాయం టిడిపి తోనే సాధ్యం. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు... జగన్ రెడ్డి పాలనలో 2,45,554 రూపాయలు రైతు అప్పుతో దేశంలోనే మొదటి స్థానం. కౌలు రైతులు ఆత్మహత్యల్లో రెండవ స్థానం, ఎక్కువ అప్పులు ఉన్న రైతు కుటుంబాల్లో మొదటి స్థానం. ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు అతి పెద్ద పండుగ. తొలకరి ఆసన్నమయ్యే సమయంలో దున్నడానికి సిద్ధంగా ఉన్న పంట పొలాన్ని శుద్ధి చేసుకుని సేద్యం మొదలుపెట్టే ఉత్సవమే ఏరువాక. భూమిని పశువులను సేద్యం పనిముట్లు పూజించే పండుగ ఇది. రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు ఏరువాక రోజు రైతులందరూ వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. చంద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేయడం. రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూలిపోయారు. నేడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. రైతు భరోసా పంట నష్ట పరిహారం సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోలు రైతులకు యంత్ర పరికరాలు పంపిణీలో వైఫల్యం చెందారు. రైతు భరోసాను రైతు దగా చేశారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారు. 3000 కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి, 4000 కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామంటూ మోసం చేశారు. ఆర్బీకేల పేరుతో ఆర్భాటనే తప్ప రైతుకు ఒరిగిందేమీ లేదు. దీంతో వ్యవసాయం గిట్టుబాటు కాక క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు. జగన్ వచ్చిన తర్వాత పాత పథకాలకు కొన్నిటికి పేర్లు మార్చారు. అన్నదాతలను ఆదుకునేందుకు చంద్రన్న అమలు చేసిన అనేక పథకాలను రద్దు చేశారు. రైతులకు కులాలు ఆపాదించిన చరిత్ర జగన్ రెడ్డి ది. చంద్రన్న పాలనలో ఒక రైతు రుణమాఫీ అన్నదాత సుఖీభవ పథకాల ద్వారానే సుమారు 21 వేల కోట్లు లబ్ధి చేకూరింది. రైతు రుణమాఫీ అన్నదాత సుఖీభవ రద్దు చేశారు. చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయి ఉంటే నాలుగు ఐదు విడతల రుణమాఫీ కింద ఒక్కో రైతుకు 40000, అన్నదాత సుఖీభవ పథకం కింద 15000 చొప్పున 75 వేల రూపాయలు కలుపుకొని మొత్తం ఐదేళ్లలో 1,15,000 వరకు వచ్చి ఉండేది. జగన్ ఇస్తోంది ఐదేళ్లలో కేవలం 37,500 మాత్రమే. ఈ కార్యక్రమానికి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ,ధంపురు భాస్కర్ యాదవ్,ఆసి.మునిక్రిష్ణ,బులెట్ రమణ,విశ్వనద్ ,సింధుజ తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు సురేంద్ర కుమార్ , కార్పొరేటర్, రాష్ట్ర జిల్లా నగర క్లస్టర్స్ యువత మహిళ మరియు తెలుగుదేశం కార్యకర్తలు సభ్యులు కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

యాంటీ కరప్షన్ ఏపీ స్టేట్ వైస్ చైర్ పర్సన్‌గా కుసుమకుమారి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆల్ ఇండియా యాంటీ కరప్షన్ కౌన్సిల్ సంస్థ నేషనల్ చైర్మన్ నాగేశ్వరరావు ఉత్తర్వులు మేరకు యాంటీ కరప్షన్ ఫోర్స్ ఏపీ స్టేట్ వైస్ చైర్ పర్సన్ గా తిరుపతి జిల్లా ప్రాంతానికి చెందిన కుసుమకుమారి నియమితులయ్యారు. నల్లధనం నిర్మూలనకు ప్రధాని చేస్తున్న ప్రయత్నం అవినీతి నిర్మూలనకు దోహదపడుతుందని ఆల్ ఇండియా యాంటీ కరప్షన్ కౌన్సిల్ సంస్థ నుండి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని ఆలోచనలు ఆచరణలలో ప్రజలకు ముందు ముందు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. తమ సంస్థ నుండి ప్రభుత్వానికి ప్రజలకు పూర్తి మద్దతు ఉంటుందని అవినీతి నిర్మూలనక గురించి తెలియజేయడానికి తమ సంస్థ నుండి అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను చైతన్య పరచడానికి ఆల్ ఇండియా యాంటీ కరప్షన్ కౌన్సిల్ సంస్థ ప్రచారం చేస్తుందని తెలిపారు.

విద్యార్థులు తార్కికులుగా ఎదగాలి:మాజీ ఐపీఎస్ అమీర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "ఎందుకు.. ఏమిటి.. ఎలా.. అని తెలుసుకునే తార్కికులుగా విద్యార్థులు ఎదగాలని మాజీ ఐపీఎస్ అధికారి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు షేక్ అమీర్ అన్నారు. శాస్త్ర విజ్ఞానాన్ని ప్రజలకు చేరవేసే గురుతర బాధ్యతను కూడా నేటితరం విద్యార్థులు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట నియోజకవర్గాల పరిధిలో 'పది'లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వేదికగా ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఐపీఎస్ అధికారి అమీర్ మాట్లాడుతూ ప్రశ్నించే తత్వం అలవడినప్పుడే, సమాధానం రాబట్టుకునే ఆస్కారం కలుగుతుందన్నారు. శాస్త్ర పరిజ్ఞానాన్ని మూఢ నమ్మకాలను బలపరిచేందుకు కాకుండా మానవాళి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వినియోగించాలని సూచించారు. ఆ దిశగా జేవీవీ ముందడుగు వేస్తోందన్నారు. ఇందుకు ప్రజా సహకారం కావాలన్నారు. విద్యార్థికి చదువుతో పాటు సామాజిక బాధ్యత అలవడితే పరిపూర్ణమైన వ్యక్తిగా ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం, సర్ సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకుని భావి శాస్త్ర వేత్తలుగా ఎదిగి కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షులు చెంగయ్య, కార్యదర్శి జయరామిరెడ్డి, ఎస్ఎస్ నాయుడు, చెంచయ్య, షరీఫ్, వెంకటకృష్ణయ్య, సూర్య ప్రకాష్, మురళి, సుబ్బరామయ్య, విజయ శేఖర్, గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో జరిగే

ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ అవగాహన సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వెంకటగిరి: దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు. ఈరోజు వెంకటగిరి నియోజకవర్గంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అవగాహన సదస్సు కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య హాజరై, మాట్లాడుతూ వైఎస్ఆర్సీపి ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాల పూర్తి కావస్తున్న ఎస్సీ ఎస్టీ నిధులను దుర్వినియోగం చేసి, ఈ దేశాన్ని పరిపాలించిన గత పాలకుల కంటే నేనేమి తీసిపోను, అని గత ప్రభుత్వాల ననుసరించి వారి కంటే నేనేమి తీసిపోను అన్నాసంధముగా ఈనాడు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తే వారి సొంత అజెండాకు నిధులను మలించి ఎస్సీ ఎస్టీలకు తీరని ద్రోహం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వమేనని ఆయన దుయ్యపడ్డారు. ఈరోజు దళిత గిరిజన ఐక్య ఉద్యమాల ఫలితముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎస్సీ ఎస్టీల సబ్ ప్లాన్ చట్టన్ని 2013లో తీసు కోచ్చింది జనాభా ప్రాతిపదికన బడ్జెట్ లోని ప్రణాళిక వ్యయంలో 16% శాతాన్ని ఎస్సీ సబ్ ప్లాన్ కు, ఆరు శాతాన్ని ఎస్టీ సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించాలి. ఈ నిధులను దళిత, గిరిజన వర్గాల సమగ్ర అభివృద్ధికి తోడ్పడే సంక్షేమ కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలి. వేరే అవచ్చారాలకు మళ్లించకూడదు. సబ్ ప్లాన్ పథకంలో ఈ ఈ నిబంధన చాలా ముఖ్యమైనది. కానీ జగన్మోహన్ రెడ్డి ఇవి ఏమి నాకు వర్తించవు నేను ఏమి అనుకుంటే అదే చేస్తాను అన్నా చందముగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది.

పాతకాల్వ పంచాయతీలో రూ.10.60 లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంట్

ఎమ్మెల్యే చెవిరెడ్డి, ఎంపీపీ మోహిత్ రెడ్డి సహకారం

భూమిపూజ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పాతకాల్వ పంచాయతీలో ప్రజలకు సురక్షిత శుద్ధ నీరు అందించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఎంపీపీ మోహిత్ రెడ్డి

సహకారంతో రూ.10.60 లక్షల నిధులు మంజూరయ్యాయి.ఆదివారం పంచాయతీ పరిధిలో ఆర్వో వాటర్ ప్లాంట్ పనులకు తిరుపతి రూరల్ మండలం వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీపీ మోహిత్ రెడ్డి సేవలను కొనియాడారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని విధంగా చంద్రగిరిలో అభివృద్ధికి సంకల్పించారని కొనియాడారు. మరో మూడు నెలల కాలంలో ఆర్వో వాటర్ ప్లాంట్ పాతకాల్వ పంచాయతీ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, నాగభూషణం, చిరంజీవి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

మోహిని అలంకారంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి

విశాలాంధ్ర - తిరుమల : నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం 7.30 గంటలకు స్వామివారు మోహినీ అలంకారంలో దర్శమిచ్చారు. అనంతరం ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ళతో అభిషేకం చేశారు.రాత్రి 7 గంటల నుండి విశేషమైన గరుడ వాహనంపై శ్రీవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.వాహన సేవలో సూపరింటెండెంట్ ఏకాంబరం, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్లలో ప్రమాదాల నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం

- టీటీడీ చరిత్రలో తొలిసారి అధికారులు, ఉద్యోగులతో సుందర తిరుమల-శుద్ధ తిరుమల డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుమల:శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల భద్రత కోసం ఘాట్ రోడ్ల ప్రయాణం లో ప్రమాదాల నివారణకు దీర్ఘ కాలిక ప్రణాళికలు సిద్ధం చేశామని టీటీడీ ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డి చెప్పారు. టీటీడీ చరిత్రలో తొలిసారిగా అధికారులు, ఉద్యోగులందరు సుందర తిరుమల -శుద్ధ తిరుమల పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారని చెప్పారు.తిరుమల అన్నమయ్య భవన్ ఆదివారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో భక్తులతో మాట్లాడారు. ఆ వివరాలు ఇవి.తిరుమలలో వేసవి ఏర్పాట్లు :- వేసవి సెలవుల్లో తిరుమల శ్రీవారి దర్శనార్థం విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ లోని అన్ని విభాగాలు సమన్వయంతో సేవలందిస్తున్నాయి. - ఇందుకోసం జూల్కై 15వ తేదీ వరకు శుక్ర, శని, ఆదివారాల్లో విఐపి బ్రేక్ దర్శనాలను ప్రొటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశాం. సుప్రభాత సేవ విచక్షణ కోటా రద్దు చేశాం. తద్వారా ఎక్కువ మంది సామాన్య భక్తులు శ్రీవారిని దర్శించుకోగలుగుతున్నారు. టీటీడీ సిబ్బందితోపాటు శ్రీవారి సేవకులు, ఇతర విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు చక్కటి సేవలు అందిస్తున్నారు. తిరుమలలో ఎక్కువ రద్దీ ఉన్న సమయంలో టోకెన్ లేకుండా దర్శనానికి వచ్చిన భక్తులు శ్రీవారి దర్శనం కోసం దాదాపు 2 రోజుల పాటు వేచి ఉండాల్సి వస్తుంది. అటువంటి సమయంలో భక్తులు ఓపికతో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.తిరుమల శ్రీవారి ఆలయంలో జ్యేష్టాభిషేకం జూన్ 2వ తేదీ నుండి తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహిస్తున్న జ్యేష్టాభిషేకం ఈరోజుతో ముగుస్తుంది.తిరుమల భద్రతపై సమీక్ష : తిరుమల భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు రాష్ట్ర హోంశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులు తిరుమలలో రెండు రోజులపాటు భద్రతాపరమైన అంశాలపై సమీక్ష నిర్వహించారు. తద్వారా భక్తుల భద్రతకు పెద్దపీట వేస్తున్నాము.సుందర తిరుమల-శుద్ధ తిరుమలఅ టీటీడీ చరిత్రలో తొలిసారి టీటీడీ లోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకులు స్వచ్ఛందంగా నెల రోజుల పాటు సుందర తిరుమల-శుద్ధ తిరుమల కార్యక్రమంలో పాల్గొన్నారు. - నెల రోజుల్లో 15,441 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 13,351 మంది కార్పొరేషన్ సిబ్బంది, 6 వేల మందికి పైగా శ్రీవారి సేవకులు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, కలెక్టరేట్, పోలీస్, న్యాయశాఖ అధికారులు తిరుమలలోని పలు ప్రాంతాలు, రెండు ఘాట్ రోడ్లు, రెండు నడక దార్లలో పారిశుద్ధ్య విధుల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మే 13వ తేదీన సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి.రమణ ం సైతం తిరుమల క్షేత్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే బృహత్తరమైన కార్యక్రమంలో పాల్గొని ఎంతో మందికి స్ఫూర్తినిచ్చారు. వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఘాట్ రోడ్లలో ప్రమాదాల నివారణకు దీర్ఘకాలిక ప్రణాళిక తిరుమల ఘాట్‌రోడ్లలో ఇటీవల డ్రైవర్ల నిర్లక్ష్యం, వాహనాల కండీషన్ బాగా లేనందు వల్ల కొన్ని ప్రమాదాలు జరిగాయి. ప్రమాదాల నివారణకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేశాము. ట్యాక్సీ డ్రైవర్లు , వాహనదార్లు డ్రైవింగ్ చేసే సమయంలో టీటీడీ నిర్ణయించిన వేగం మేరకే నిదానంగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడకుండా, మలుపుల వద్ద పరిమిత వేగంతో , ఓవర్ టేక్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నాను. ఎస్వీబిసి తిరుమల ధర్మగిరి వేద పాఠశాలలో మే 16న సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం జరిగింది. నాలుగు బృందాల్లో వేద పండితులు మొత్తం 2,808 శ్లోకాలను దాదాపు 16 గంటల పాటు నిర్విరామంగా పారాయణం చేశారు. దేశం నలుమూలలతోపాటు విదేశాల నుండి భక్తులు ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి ద్వారా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.తిరుమల నాదనీరాజనం వేదికపై మే 17వ తేదీ నుండి అయోధ్యకాండ పారాయణం ప్రారంభమై కొనసాగుతోంది.వేదిక్ హెరిటేజ్ కారిడార్ వేదాల్లోని అంతరిక్ష విజ్ఞానం, యాజమాన్య నిర్వహణ, గణితం, ఆరోగ్య సంరక్షణ, యోగ, ఆహారం తీసుకోవాల్సిన విధానం లాంటి దాదాపు 190 అంశాలను భావితరాలకు తెలియజేసేందుకు శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వేదిక్ హెరిటేజ్ కారిడార్‌ను ప్రారంభించింది.ఈ అంశాలపై "భారతీయ విజ్ఞాన ధార" అను శీర్షికపై సోషల్ మీడియా, ఎస్వీబిసి ద్వారా ఒక్కో అంశం పై 10 నిమిషాలు ప్రసారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. దీనిద్వారా ఆధునిక జీవన విధానంలో వేద విజ్ఞానం ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలుసుకోవచ్చు. నిర్ణీత సమయంలో ఎవరైనా వచ్చి ఈ చిత్ర ప్రదర్శనను చూసి, విషయాలను తెలుసుకోవచ్చు.జూన్ 7న ముంబ్కైలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ : మహారాష్ట్ర ప్రభుత్వం నవీ ముంబ్కైలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి రూ 600 కోట్ల విలువైన 10 ఎకరాల భూమి టీటీడీకి కేటాయించింది. ఈ భూమిలో దాత, రేమాండ్స్ కంపెనీ అధినేత గౌతమ్ సింఘానియా రూ.100 కోట్ల వ్యయంతో శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయం నిర్మించనున్నారు. జూన్ 7న ఈ ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ సిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఇతర ప్రముఖులు భక్తులు పాల్గొంటారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో మే 31వ తేదీన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించాం. ఈ ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం టీటీడీ కి 10 ఎకరాల భూమి కేటాయించింది.

జమ్మూలో శ్రీవారి ఆలయ మహాసంప్రోక్షణ :

సనాతన హైందవ ధర్మప్రచారంలో భాగంగా టీటీడీ దేశవ్యాప్తంగా అన్ని ముఖ్య పట్టణాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తోంది. ఇటీవల సీతంపేట, రంపచోడవరంలో నిర్మించిన శ్రీవారి ఆలయాల్లో ఆగమోక్తంగా మహాసంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జమ్మూలోని మజీన్ గ్రామంలో శ్రీవారి ఆలయం నిర్మాణం కోసం జమ్ము- కాశ్మీర్ ప్రభుత్వం 60 ఎకరాల భూమి కేటాయించింది. ఆభూమిలో దాదాపు రూ.30 కోట్ల వ్యయంతో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు జూన్ 3 నుండి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నాం. 8వ తేదీ జరిగే మహాసంప్రోక్షణలో జమ్ముకాశ్మీర్ లెఫ్ట్ నెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రులు శ్రీ కిషన్ రెడ్డి, జితేంద్ర ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.వైద్య సేవలుటీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న బర్డ్ ఆసుపత్రిలో ఇటీవల ఒకే రోజు ఆరుగురికి కాక్లియర్ ఇంప్లాంట్స్ అపరేషన్లు, ఆరుగురికి గ్రహణమొర్రి అపరేషన్లను ప్రముఖ వైద్య నిపుణులు విజయవంతంగా నిర్వహించారు . అదేవిధంగా ఈ ఏడాది ఇప్పటిదాకా 50 మందికి గూని నివారణ శస్త్రచికిత్సలు నిర్వహించాము. శ్రీ పద్మావతి హృదయాలయంలో 20నెలల వ్యవధిలోనే 1450 మంది చిన్నారులకఉచితంగా గుండె అపరేషన్లు నిర్వహించాము . క్లిష్టమైన గుండె అపరేషన్లు కూడా ఆరోగ్య శ్రీ లేదా ఆయుష్మాన్ భారత్ స్కీంల కింద, ప్రాణదానం ట్రస్టు సహకారంతో నిర్వహిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు కూడా ఈ సదుపాయాన్ని ఉపయోగించు కుంటున్నారు. మూడు గుండెమార్పిడి ఆపరేషన్లు కూడా విజయ వంతంగా నిర్వహించాము.నకిలీ ఉద్యోగ ప్రకటనలతో మోసపోకండి టీటీడీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంత మంది వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తుల మీద ఐటి విభాగం ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. నిరుద్యోగులు ఇలాంటి ప్రకటనలు నమ్మి మోస పోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.మే నెలలో నమోద్కైన వివరాలు :దర్శనం :- శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య - 23.38 లక్షలు హుండీ : హుండీ కానుకలు రూ.109.99 కోట్లులడ్డూలు :- విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య - 1 కోటి 6 లక్షలు అన్నప్రసాదం :- అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల సంఖ్య -56.30 లక్షలు కల్యాణకట్ట :- తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య -11 లక్షలుఈ కార్యక్రమంలో జేఈవో లు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీ బీసీ సిఈవో షణ్ముఖ్ కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

గూడూరులో ఏరువాక కార్యక్రమం

రైతుల అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - గూడూరు : రైతుల అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యపడుతుందని టీడీపీ రాష్ట్ర నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి అన్నారు. ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని గూడూరు మండలం తిప్పవరప్పాడు గ్రామంలో ఆదివారం టీడీపీ నాయకులు ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సూచనలతో మండల పార్టీ అధ్యక్షులు కోండూరు వెంకటేశ్వర్లు రాజు అధ్యక్షతన ఏరువాక కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు అతి పెద్ద పండుగ అన్నారు. తొలకరి ఆసన్నమైన సమయంలో దున్నడానికి సిద్ధంగా ఉన్న పంట పొలాన్ని శుద్ధి చేసుకుని సేద్యం మొదలుపెట్టే ఉత్సవమే ఏరువాక అన్నారు. భూమిని, పశువులను, సేద్యం పనిముట్లను పూజించే పండుగ అన్నారు. రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఏరువాక రోజు రైతులందరూ వ్యవసాయ పనులు ప్రారంభిస్తారన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా మహానాడు వేదికపై ప్రకటించిన మేనిఫెస్టోలో ఆంధ్రప్రదేశ్ లో అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. జగన్ రెడ్డి పాలనలో రైతు లందరూ మోసపోయారన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. రైతు భరోసా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోలు రైతులకు యంత్ర పరికరాలు పంపిణీలో వైఫల్యం చెందారన్నారు. రైతు భరోసా పేరుతో రైతును దగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలు బాగుపడాలంటే మరలా చంద్రన్న పాలన రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, పార్లమెంట్ రైతు కార్యదర్శి దుద్దా రాఘవరెడ్డి, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముమ్మడి అమరేంద్ర, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసుపాక పెంచలయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి కోటేశ్వరరావు, రాధాకృష్ణా రెడ్డి, సుధాకర్ నాయుడు, హరికృష్ణ నాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సురుటుపల్లి ఆలయంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

భక్తుల వసతి గృహానికి,రథం షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలుగొందుతున్న శ్రీపల్లికొండే శ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులపై ఆలయ ధర్మకర్తల మండలి దృష్టి సారించింది.భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేయాలన్న ఉద్దేశంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది.బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలలకే ఆలయ ధర్మకర్తల మండలి అభివృద్ధి పనులను సరవేగంగా చేపట్టి పూర్తి చేయడానికి సన్నద్ధమయ్యారు.ఇందులో భాగంగానే ఆదివారం సురుటుపల్లి ఆలయ ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ నేపథ్యంలో ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,సభ్యులు మునివేలు,కవితసందీప్, సత్యరమేష్, చిత్రరఘు, ఆనంద్, సురేష్,ప్రత్యేక ఆహ్వానితులు బాలిరెడ్డి రాధాకృష్ణారెడ్డి తదితరుల సమ క్షంలో ఆలయ ఈవో కోటి రామచంద్ర రెడ్డి పర్యవేక్షణలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,నారాయణవనం జడ్పిటిసి సుమన్ కుమార్ భక్తుల వసతి గృహానికి,రథం షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అంతకుముందు ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ ఆధ్వర్యంలో గణపతి పూజ,కలస పూజ తదితర పూజ ప్రక్రియలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా శంకుస్థాపన పూజ కార్యక్రమాన్ని భక్తుల సందడి మంగళ వాయిద్యాలు మధ్య అత్యంత వైభవితంగా జరిపించారు. అనంతరం ఏడు లక్షల రూపాయలు వ్యయం కాగల రథం షెడ్డు నిర్మాణానికి రుత్విక్కులు మంత్రోచ్ఛరణాల మధ్య ధర్మకర్తల మండలి చైర్మన్ బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమి పూజ చేశారు. అనంతరం ఇదే తరహాలో 10 లక్షల రూపాయలు వ్యయం కాగల భక్తుల వసతి గృహానికి స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దాత పరమశివంతో కలిసి భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అయ్యేలా ధర్మకర్తల మండలి దృష్టి సారించాల్సి ఉందన్నారు.ఆలయాన్ని దర్శించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించే దిశగా ధర్మకర్తల మండలి అడుగులు వేయాలన్నారు.ఆలయ అభివృద్ధి పనులకు సంబం ధించి సంపూర్ణ సహకారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామన్నారు. ఆలయాల్లో రాజకీయాలకు ఎలాంటి తావు లేదన్నారు. పైగా భక్తుల మనోభావాలకు లోటు లేకుండా చూడాల్సిన బాధ్యత ఆలయ కార్య నిర్వహణ అధికారిపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. అలాగే దాతల ద్వారా కోనేటి నిర్మాణం చేపట్టి పూర్తి చేయించడానికి ధర్మకర్తల మండలి చర్యలు తీసుకోవాలన్నారు. తదనంతరం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూల ముసు,ధర్మకర్తల మండల చైర్మన్ బాలాజీ రెడ్డితో పాటు సభ్యులను ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ పూలమాలలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం ఎస్ఐ హనుమంతప్ప, సత్యవేడు ఎస్ఐ పురుషోత్తం రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్లు విద్యా నాథరెడ్డి, అపరంజిరాజు, వైఎస్ఆర్సిపి నేతలు చంద్రశేఖర్ రెడ్డి,భాస్కర్ నాయుడు, పొలపద్మనాభం, ఉమాపతి, నారాయణ, సురేష్, సుబ్రహ్మణ్యం, జగదీష్, సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్, ఎంపీటీసీ బాలయ్య, సర్పంచులు రవి రెడ్డి,ఆనంద్,చిన్నదొరై,ఎంపీ రవి,శ్యామ్,రమణయ్య నాయుడు టిడిపి నేత ప్రవీణ్ కుమార్ రెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి ట్రై సైకిల్ పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కలిశెట్టి చెంచుకృష్ణయ్య మెమోరియల్ ట్రస్ట్ కొణిదల మునిగిరీష్ దాతృత్వంతో గూడూరు టూ టౌన్ కోర్ట్ సెంటర్ మసీదు ప్రక్కన నివాసం ఉంటున్న దివ్యాంగురాలు మంగళపూరు నాగలక్ష్మికి మూడు చక్రాల సైకిల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునిగిరీష్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సైన్స్ సంస్థ అయినప్పటికీ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. బావ చెంచుకృష్ణయ్య జ్ఞాపకార్థం జేవివి ఆధ్వర్యంలో కార్యక్రమం చేయాలని అనుకున్నానని నాగలక్ష్మి అను దివ్యాంగురాలికి ట్రై సైకిల్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మంచి కార్యక్రమాలు చేస్తున్న జేవివి సభ్యులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారా యణ, పురుషోత్తమరావు, రాధయ్య, కటకంశ్రీను, నక్కాగోపి, ఎస్.కె. సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ఒడిస్సా రైలు ప్రమాదంపై మయూరి శ్యామ్ యాదవ్ దిగ్భ్రాంతి

విశాలాంధ్ర - గూడూరు : ఒడిస్సా బాలేశ్వరం వద్ద జరిగిన రైలు ప్రమాదం పై సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ రైల్వే డివిజన్ డిఆర్ యుసిసి సభ్యులు, రొటేరియన్ డాక్టర్ బి. శ్యామ సుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైలు ప్రమాద దుర్ఘటన తన మనసును కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.గాయపడి హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. గూడూరు, చుట్టుపక్కల పరిసర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఎవరైనా కోరమండల్ ఎక్స్ ప్రెస్ లో ప్రయాణించి వారి ఆచూకీ తెలియని పక్షంలో, స్థానిక రైల్వే స్టేషన్లోని సమాచార కేంద్రం వద్ద సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. రైల్వే శాఖ గూడూరు నుండి ఒక హెల్ప్ లైన్ నెంబర్ కూడా ఇచ్చిందన్నారు. వినిగించుకోవాలని ఆయన కోరారు.

పల్లకీలో మోహినీ అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి

విశాలాంధ్ర - తిరుమల : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు స్వామివారు మోహినీ అలంకారంలో దర్శమిచ్చారు. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ఆలయ మాడ వీధుల్లో కోలాహలంగా వాహనసేవ జరిగింది.అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ళతో అభిషేకం చేశారు.రాత్రి 7 గంటల నుండి విశేషమైన గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

జమ్మూలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ

మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుమల : శాస్త్రోక్తంగా పంచగవ్యప్రాశన జమ్మూలోని మజీన్ గ్రామంలో తావి(సూర్యపుత్రి) నది ఒడ్డున టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పంచగవ్యప్రాశన నిర్వహించారు. ఉదయం పుణ్యాహవచనం, పాలు, పెరుగు, నెయ్యి, గోమూత్రం, గోమయంతో పంచగవ్యప్రాశన చేపట్టారు. ఆ తరువాత యాగశాలలో ఏర్పాటు చేసిన 18 హోమగుండాల్లో వాస్తుహోమం, అకల్మష ప్రాయశ్చిత్త హోమం, రక్షాబంధనం నిర్వహించారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ట, కుంభ స్థాపన, కుంభారాధన, విశేష హోమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణ దీక్షితులు, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్ రెడ్డి, శివప్రసాద్, ఈ ఈ సుధాకర్, డెప్యూటీ ఈ ఈ రఘువర్మ, ఏఈవో కృష్ణారావు, ఏఈ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సాయికృష్ణ పాల్గొన్నారు.

సొంత నిధులతో కల్వర్టు నిర్మాణం

ఆదర్శంగా నిలిచిన కరణాలవీధి ప్రజలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని కరణాల వీధి ప్రజలు సొంత నిధులతో కల్వర్టు నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారు. గూడూరు పట్టణంలోని కరణాలవీధి, బాలాజీనగర్ ప్రాంతవాసులకు ఎన్నో ఏళ్ళుగా ఇబ్బందిగా ఉన్న కల్వర్టు నిర్మాణాన్ని పీఎస్ఆర్ ట్రస్టు, ఆ ప్రాంత ప్రజల సహకారంతో పూర్తి చేశారు. కల్వర్టు నిర్మాణానికి ట్రస్టు తరపున లక్షా యాభైవేల రూపాయలను స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ, వైకాపా నేత శివకుమార్ రెడ్డి అందించారు. ఈ కల్వర్టు నిర్మాణంలో స్థానికులు కొందరు తమవంతు సహకారం అందించారు. ఈ క్రమంలో భాగంగా ఆదివారం స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ కల్వర్టును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే అక్కడ ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు ఆమె స్థానికులతో కలిసి కాలువ పరిశీలించారు. కల్వర్టు నిర్మాణం పూర్తి కావడంతో స్థానిక నాయకులు దేవసేనమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కల్వర్టు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రెండు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కొవిడ్ సమయంలో మరింత అవస్థలు పడ్డారన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని వెంటనే కల్వర్టు నిర్మాణం చేపట్టామన్నారు. ఆర్థికంగా సాయం అందించిన స్వరూప్, ప్రదీప్ లు కష్టపడి నిర్మాణం పూర్తయ్యేలా చూశారని అభినందించారు. పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటామని తెలిపారు. సమాజం మన కోసం ఏమి చేసిందని కాదు, సమాజానికి మనం ఏం చేశామని ఆలోచించుకోవాలని దేవసేనమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు సీహెచ్. సాయి, రమణయ్య, స్వరూప్, మల్లికార్జున, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మణ్ణి సన్నిధి లో అఖండ జ్యోతి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణం లో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో ఈ నెల 8 వ తేదీ నుండి ప్రారంభం కానున్న తిరునాళ్లలో భాగంగా ఆదివారం అఖండ జ్యోతిని వెలిగించారు, ముందుగా ఆలయం లో అమ్మణ్ణి ఎదుట అఖండ జ్యోతికి వేదపండితుల చేత పూజలు చేశారు,ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి,ఆలయం ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి ,చేతులు మీదుగా పూజలు జరిపించిన అనంతరం,అఖండ జ్యోతిని ఆలయం లోని పరివార దేవతలకు చూపించి హారతులు ఇచ్చారు, అఖండ జ్యోతిని చెంగాళమ్మ పాదాల చెంత ఉంచి హారతులు ఇవ్వడం జరిగింది,అనంతరం శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి మూలవిరాట్ కు ఎడమవైపున అఖండ జ్యోతిని ఉంచి ఆలయ వంశపారంపర్య పూజారులు చేతులు మీదుగా అఖండ జ్యోతిని వెలిగించారు, ఈ కార్యక్రమం లో ఆలయ ట్రస్ట్ సభ్యులు ముప్పాళ్ల చంద్ర శేఖర్ రెడ్డి,మన్నెముద్దు పద్మజ,బండి సునీత ,నాయుడు కుప్పం నాగమణి ,పెనుబేటి మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

మంత్రి, ఎంపీపై కారుకూతలు కూస్తే సహించం: ఎంపీ రెడ్డప్ప

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు వైసిపి ముఖ్య నేతలతో కలిసి చిత్తూరు ఎంపీ రెడ్డప్ప శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ గత రెండు రోజుల ముందట రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాల పైన మాట్లాడటం జరిగిందని ఎవరైనా ప్రాజెక్టు నిర్మాణానికి ముందుకు వస్తే నిర్మాణ పనులు అప్పజెప్పడానికి సిద్ధంగా ఉన్నామని మీడియా సమావేశంలో తెలపడం జరిగిందన్నారు. దీనిపైన వ్యాపారవేత్త అని చెప్పే రామచంద్ర యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించి మా నాయకులు పైన ఇష్టానుసారంగా వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అసత్య ఆరోపణలు చేయడం జరిగిందన్నారు. ఆయన చేసిన అసత్య వ్యాకలను ఖండిస్తున్నామన్నారు. పట్టణ శివారులో ఏర్పాటు చేసిన బైపాస్ రోడ్డులో 1600 కోట్లు లూటీ చేశారని పేర్కొనడం జరిగిందన్నారు. బైపాస్ రోడ్డు మొత్తం 290 కోట్లు తో వేస్తే 1600 కోట్లు అవినీతి జరిగినట్లు ఎలా చెప్పగలరన్నారు ఏ పార్టీకి ప్రతినిధి కాకుండా ఏ అజెండా లేకుండా ఇష్టానుసారంగా ప్రశాంతంగా ఉన్న పుంగనూరులో లేనివి ఉన్నట్లు ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు . నీవు రాజకీయాల్లోకి రావాలనుకుంటే నేరుగా టిడిపి నుండి గాని బిజెపి నుండి గాని ఇతర ఏ పార్టీ నుండైనా వచ్చి ప్రజల మనసు గెలిచి గెలవాలి తప్ప వ్యక్తిగత దూషణలు చేస్తే బుద్ధి చెప్పడం జరుగుతుం దన్నారు. మా నాయకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై నువ్వు గెలిస్తే చిత్తూరు ఎంపీ అయిన నేను మీ ఇంటిలో పని మనిషిగా పని చేయడం జరుగుతుందన్నారు అదే నువ్వు ఓడిపోతే నువ్వు ఏమి చేయగలవు అని చెప్పగలవా అన్నారు. ఏ విషయం పైన అయినా సరే బహిరంగ చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని నువ్వు ఎక్కడ చర్చకు పిలిచినా మా యువతే నీకు సమాధానం చెప్పడం జరుగుతుందన్నారు. రైతు బేరి బహిరంగ సభ మేము అడ్డుకున్నామని మాపై దుష్ప్రచారం చేస్తున్న తప్ప బహిరంగ సభ నిర్వహించాలంటే పోలీసులు పర్మిషన్ తీసుకోవాల్సిన అవసరం ఉంటుందనే విషయం తెలియకుండా మదనపల్లి ఈశ్వరమ్మ కాలనీ నుండి రామసముద్రం మండలం చంబకురు నుండి కొంతమందినీ కిరాయికి తెచ్చుకుని నడుంలో సభ నిర్వహిస్తానంటే పోలీసులు అడ్డుకోకుండా ఉంటారా అని ప్రశ్నించడం జరిగింది. నీవు చంద్రబాబు దూతగా వచ్చి ఉంటే నేరుగా రాజకీయాల్లోకి వచ్చి మాట్లాడితే సరైన రీతిలో సమాధానం చెప్పడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా 16 చీటింగ్ కేసులు ఉన్న నీవు బెంగుళూరు ఎయిర్పోర్ట్కు వెళ్లాలన్న నాలుగు కార్లు మారి వెళ్లే పరిస్థితి నీది అన్నారు. బాధితుల వలన ఎక్కడ ఇబ్బంది వస్తుందనే ఉద్దేశంతో కేంద్రంలో ఉన్న కొంతమంది సహాయంతో వై కేటగిరి తెచ్చుకుని సెక్యూరిటీ నడుమ తిరిగే నీవు మా నాయకుల గురించి మాట్లాడతావా అంటూ హెచ్చరించారు. ప్రజా క్షేత్రంలో ప్రజల మనసు గెలవాలి గాని 2019 ఎన్నికల్లో 2000 టోకెన్లు పంపిణీ చేసి ఓటర్లను మోసం చేసిన చరిత్ర నీది అన్నారు రాష్ట్ర మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి ఎన్నికల్లో ప్రజా మనసు గెలుచుకొని ప్రజా మద్దతుతో ఎన్నిక కావడం జరిగిందని జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో గతంలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అందువలన ఎన్నో ఎకరాలకు సాగునీరు అందుతుం దన్నారు. చరిత్ర తెలుసుకోకుండా నాయకుల కంపెనీపై అసత్య ప్రచా రాలు చేయడం సిగ్గుచేటు అన్నారు ప్రజా సంక్షేమం కోసం నియోజకవర్గ పరిధిలో ప్రాజెక్టులు నిర్మించి త్రాగునీరు సాగునీరు అందించడం కోసం ముందుకు వెళుతుంటే ఆ ప్రాజెక్టుల పైన అసత్య ప్రచారాలు చేసి ప్రజలను తప్పు దోవ పట్టించడం జరిగిందన్నారు. ప్రాజెక్టులు నిర్మించేటప్పుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయన్నారు. భూమి కోల్పోయిన ప్రతి రైతుకు పరిహారం అందుతుందన్నారు. ప్రజలను తప్పుదోవ పెట్టే వ్యక్తులను రాబోయే రోజుల్లో ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. ఇప్పటికైనా నీ పని నువ్వు చేసుకుని ముందుకు వెళ్తే బాగుంటుందన్నారు. లేకపోతే మా పార్టీ యువత నీకు బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మూడ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగరాజు రెడ్డి కౌన్సిలర్ అమ్ము మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా యువ నాయకులు రాజేష్ హేమంత్ సూరి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎంఎల్సీ భరత్

విశాలాంధ్ర - రామకుప్పం : రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న 40 శాతం రాయితీ తో వేరుశనగ కాయలను ఆదివారం మండల పరిధిలోని విజలాపురం పంచాయతీ కి చెందిన రైతులకు చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ మరియు విజలాపురం పంచాయతీ సర్పంచ్ బాబురెడ్డి ల ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాలా అందుబాటులో ఉండేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు ఎరువులు తదితరాలను రైతులకు అవగాహన కల్పించేందుకు సిబ్బంది సహయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు కార్యక్రమం లో సర్పంచ్ బాబురెడ్డి ఎంపీటీసీ వెంకట్రామే గౌడు రైతు భరోసా కేంద్ర సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి:ఆర్టీసీ డైరెక్టర్ రాజారెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణంలోని ఆర్టీసీ డిపోను ఆదివారం రోజున రాష్ట్ర ఆర్టీసీ డైరెక్టర్ రాజారెడ్డి సందర్శించడం జరిగింది డిపోలో సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు ప్రాంతంలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయడానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంతో చొరవ తీసుకొని కృషి చేయడం జరిగిందన్నారు అందులో భాగంగా అన్ని విధాలుగా ఆర్టీసీ డిపో ఏర్పాటు కావడం జరిగిందన్నారు. డిపో అభివృద్ధి కోసం ఉద్యోగులంతా ఒకరికొకరు సమన్వయం చేసుకొని అభివృద్ధి చేయ దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మరి ముఖ్యంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం మనీ ఉద్యోగులంతా ఒకటే లాగా ముందుకు వెళ్లాలని సూచించారు డిపో మేనేజర్ సుధాకర్ అయ్యా ఉద్యోగులందరినీ సమానంగా చూసి ఉద్యోగుల అభివృద్ధి కోసం సహాయపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో అభివృద్ధి కమిటీ చైర్మన్ జయరాం రెడ్డి వైయస్సార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కరీముల్లా పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి సారించండి

వైసీపీ నేతలకు ఇతవు పలికిన ఆర్సీవై టీం సభ్యులు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని వ్యాపారవేత్త బి రామచంద్రా యాదవ్ నివాసం నందు ఆదివారం రోజున ఆర్ సి వై టీం సభ్యులు సాంబమూర్తి రమేష్ ఆనంద్ నగేష్ మహేష్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు ఎంపీ హోదాలో ఉన్న రెడ్డప్ప పుంగనూరు ప్రాంత నివాస అయినప్పటికీ వ్యక్తిగత దూషణలు మా నాయకుడిపై చేయడం చాలా బాధాకరమన్నారు మా నాయకుడు రామచంద్ర యాదవ్ 2015 సంవత్సరంలో ఆయన చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా ఇచ్చినప్పటికీ 2018 లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి చెక్ బౌన్స్ చీటింగ్ కేసు నమోదు చేయడం మా నాయకుడికి ఏం సంబంధం అని పేర్కొన్నారు చిత్తూరు ఎంపీ రెడ్డప్ప ఇష్టానుసారంగా వ్యక్తిగత జీవితం గురించి మా నాయకుడి పై మాట్లాడటం చాలా బాధాకరమన్నారు మేం ఏదో ప్రాజెక్టును అడ్డుకున్నట్లు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు అభివృద్ధికి ఎప్పుడూ మేము సకరిస్తామన్నారు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రాజెక్టుల నిర్మాణాన్ని తప్పు బట్టి వంద కోట్ల జరిమానా విధించడం 25 కోట్ల రూపాయలు వెంటనే కృష్ణ బోర్డు నందు డిపాజిట్ చేయాలని చెప్పడం జరిగిందన్నారు రైతులకు పరిహారం ఇవ్వకుండా ఓకే జీవో పై మూడు ప్రాజెక్టుల నిర్మాణం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంబంధించిన కంపెనీ చేయడం వలన కోర్టులు తప్పు పట్టడం జరిగిందన్నారు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని అభివృద్ధి కోసం పని చేయాలి తప్ప వ్యక్తిగత విమర్శలు మానాలని వైసీపీ నేతలకు ఆర్సీవై టీం సభ్యులు పలికారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏరువాక పూజను ప్రారంభించిన రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని బైపల్లి రైతులతో ఆదివారం పౌర్ణమి రోజున అత్యంత వైభవంగా పది జతల కాడెదెలతో నాగలి కట్టి పూజను ప్రారంభించారు రైతే రాజ్యానికి వెన్నెముకని రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని రైతులను ఉద్దేశించి తెలిపారు రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు కల్తీ లేని ఎరువులను పంపిణీ చేసిన ఎడల రైతు పంటలు పండించుకొని జీవనం గడుపుతారని ఆయన తెలిపారు రైతులు పాలిటి కష్టం వచ్చినా నష్టం వచ్చిన ప్రభుత్వంతో పోరడానికి నేను ముందు ఉంటానని ఆయన తెలిపారు ఏరువాక పూజలో పాల్గొనడానికి మండలం నుంచి అధిక సంఖ్యలో రైతుల అక్కడకు చేరుకున్నారు ఈ పూజకు అధిక సంఖ్యలో పశువులు రావడంతో సంక్రాంతి పండుగ లాగా జరిగిందని రైతులు ఉన్నారు ఈ కార్యక్రమంలో సాంబ రమేష్ చిన్ని వెంకటరమణ హరి గిరినాథ్ అనిల్ కుమార్ మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైశ్య యూత్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులుగా రాచపల్లి బాలాజీ

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు కు చెందిన వ్యాపారవేత్త రాచపల్లి బాలాజీని సౌత్ ఇండియా వైశ్య యూత్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంస్థ ఫౌండర్ చైర్మన్ టిటిడి బోర్డు సభ్యులు మొరం శెట్టి శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అందరి సహకారంతో వైశ్య యూత్ పరిషత్ ను ముందుకు తీసుకెళ్తామని ఇందులో భాగంగా సప్త సూక్త పథకం అవలంబిస్తామని వైశ్యులలో రాజకీయ చైతన్యం తీసుకుని రావడం, సనాతన ధర్మాలను కాపాడటం గో సేవ చేయడం కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

పచ్చదనం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం :జెసి

విశాలాంధ్ర -చిత్తూరు: పచ్చని చెట్లు ప్రగతి కి మెట్లు అని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ అంశంపై జరిగిన సమావేశం లో చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ. వాల్టా చట్టం కింద చెట్లను నరికితే వారి వద్ద నుండి రూ. 50,000 జరిమానా వసూలుచేయబడు తుందన్నారు. పచ్చదనం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని తెలిపారు. సిపిఐ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ చదలవాడహరిబాబు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన జీవితంలో నాలుగు చెట్లనుపెంచవలసిన ఆవశ్యకతఉందన్నారు. చెట్లను నరకడం వలననేఅధికఉష్ణోగ్రతల తో మనము బాధపడుతున్నామనన్నారు. సిపిఐ ఏపీ చాప్టర్ వారు రూపొందించిన గోడ పత్రికను జిల్లా జాయింట్ కలెక్టర్ వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మక్కెన అచ్చయ్య,లక్ష్మీ చెన్నకేశవరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చిట్టిబాబు నాయకత్వంలో థామస్ ను గెలిపించుకుందాం

మీడియా కోఆర్డినేటర్ కిషన్ చంద్

విశాలాంధ్ర- వెదురుకుప్పం: జీడి నెల్లూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ చిట్టిబాబు నాయుడు నాయకత్వం లో ఇటీవల నియోజకవర్గ బాధ్యతలు తీసుకున్న డాక్టర్ థామస్ ను రానున్న సార్వత్రిక ఎన్నికలలో గెలిపించుకునేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చందు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చెన్నుగారి పల్లి లో వెలసిన కరికమాను గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డాక్టర్ థామస్ కు నియోజకవర్గ బాధ్యులు గా నియమించడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపిందన్నారు.నియోజకవర్గ కోఆర్డినేటర్ గా ఉన్న చిట్టిబాబు నాయుడు బాదుడే బాదుడు,ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించి పార్టీ కేడర్ ని బలపరిచారన్నారు. అంతే కాకుండా వైకాపా అరాచకాలు తిప్పికొడుతూ బూత్ లెవల్,క్లస్టర్ ఇంచార్జి లు వారిగా పార్టీ ని అన్నివిధాల నాలుగు సంవత్సరాలు గా పటిష్టం చేశారన్నారు.ఈనేపథ్యంలో చిట్టిబాబు నాయుడు నాయకత్వం లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో డాక్టర్ థామస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీ కి పంపేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటినుంచే సైనికుల్లా పనిచేయాలని అన్నారు.అనంతరం అమ్మవారి ఆలయం ఎదుట 101 టెంకాయిలు కొట్టి మొక్కులు తీర్చున్నారు.ఈసందర్భంగా మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి మాట్లాడుతూ నియోజక వర్గంలో చిట్టిబాబు నాయుడు టిడిపి ని కుప్పం తర్వాత జీడి నెల్లూరు కంచుకోటగా ఉండేవిధంగా పార్టీ ని అభివృద్ధి చేసారని,ఆయన నాయకత్వం లో డాక్టర్ థామస్ను ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపుదామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గాలి బాబునాయుడు,వరప్రసాద్,గంగయ్య,శ్రీరాములు రెడ్డి,అనిల్, రమేష్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

నేడు "స్పందన" కార్యక్రమం

విశాలాంధ్ర-చిత్తూరు : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ శాఖ అధికారులు హాజరుకానున్నారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి పలు సమస్యలపై జిల్లా నలుమూల నుంచి వచ్చే ప్రజల వద్ద నుంచి అధికారులు అర్జీలను స్వీకరించనున్నారు. అలాగే చిత్తూరు ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్పందన నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు.

గాన గంధర్వునికి ఘన నివాళి

విశాలాంధ్ర- పలమనేరు : గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో కళాకారులు సాహితీవేత్తలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పి తులసీనాథం నాయుడు మాట్లాడుతూ. తెలుగు మాట పాటలు ప్రపంచవ్యాప్తం చేసిన ఘనుడు బాలసుబ్రమణ్యం అన్నారు. ఈ సందర్భంగా గాయకులు పాటలు పాడి అలరించారు. పాటలు పాడటంలో ప్రతిభ చూపిన జె కృష్ణ, సురేందర్ నాయుడు,సిద్ధారెడ్డి, దేవరాజులు, చంగల్ రాయప్ప, దవనముని,గిరిధర్ మూర్తి, శివ శంకర్ రెడ్డి లను సంస్థ నిర్వాహకులు పి తులసీనాథం నాయుడు, పుష్ప,శ్రీపురం సీతారామయ్య, మురళీమోహన్,ఘనంగా సత్కరించారు.

టిడిపి కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని కో ల మాసనపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న ఆయాం రెడ్డి గారి పల్లె గ్రామానికి చెందిన 20 టీడీపీ కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ సమక్షంలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పిఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటే గౌడ విలేకరులతో మాట్లాడుతూ... సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షణేతులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీలో చేరిన వారు సుబ్రహ్మణ్యం, గురు స్వామి,నటరాజు, చంద్రప్ప,రఘుపతి, గజేంద్ర, ప్రవీణ్ కుమార్, వెంకటరామయ్య, సుబ్బయ్య, వెంకటేష్, మనోహర్, చంద్రప్ప, శివకుమార్, మణి, సుబ్రమణి,నాగరాజు, చిట్టి,చంద్రప్ప, నారాయణస్వామి,రాఘవేంద్ర, తదితరులు ఉన్నారు.

పర్యావరణ పండుగ చేద్దాం రండి

విశాలాంధ్ర - పలమనేరు : ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర పలమనేరు పరిరక్షణ సమితి సహకారంతో పర్యావరణ దినోత్సవానికి కావాల్సిన సన్నాహక కార్యక్రమం గురించి చర్చించడం జరిగినది. పర్యావరణ దినోత్సవం ఆదివారం పట్టణంలో మొక్కలతో ర్యాలీ నిర్వహించి ప్రజలలో మొక్కలు యొక్క ఆవశ్యకతను గురించి వివరించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా పలమనేరులో పర్యావరణానికి సహకరించిన సేవ రత్న శ్రీపురం సీతారామయ్య,లక్ష్మీ జువెలరీస్ ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు గణపతి, నాగరాజు, మరియు వీరభద్ర గౌడ్ గారిని పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర మరియు పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం సభ్యులు సన్మానించారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఈశ్వరుని గుడి వద్ద నుండి మొక్కల ర్యాలీ ప్రారంభమగునని, అందరూ ఈ కార్యక్రమంనకు వచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుణశేఖర్, గిరిధర్ మూర్తి , తులసి నాదం నాయుడు, సదానంద రెడ్డి ,అమర్నాథ్ రెడ్డి , సిద్ధారెడ్డి , సురేంద్రనాథ్ ,పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు,అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైల్వేలో లక్ష ఉద్యోగాలు ఖాళీలు ఉన్న

బిజెపి ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయలేదు

మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : రైల్వే శాఖలో సుమారు లక్ష ఉద్యోగాలు ఖాళీలు ఉంటే వాటిని భర్తీ చేయకుండా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ ఆరోపించారు. మండలంలోని ముక్కళత్తూరు పంచాయితీ ఎం నాసంపల్లి దళిత వాడలో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ఆదివారం మాజీ కేంద్రమంత్రి పర్యటించారు ఈ సందర్భంగా ఒకప్పటి మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రస్తుతం అధికారులు ఉన్న నరేంద్ర మోడీ అమలు చేసిన పథకాలపై పలువురు దళితుల వద్ద అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రస్తుత సీఎం జగన్ రెడ్డి మాజీ సీఎం చంద్రబాబు నాయుడులు చిత్తూరు జిల్లాకు చేసిందేమీ లేదని అంతేకాకుండా గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులను అమలు చేయకుండా పక్కన పెట్టారని ధ్వజమెత్తారు. ఒరిస్సా వద్ద జరిగిన రైలు ప్రమాదంలో పూట గడవని కటిక పేదవారు మాత్రమే అధిక సంఖ్యలో మరణించినా గాని బిజెపి ప్రభుత్వం మభ్యపెడుతుందని విమర్శించారు. ఈ సమావేశంలో పిసిసి మెంబర్లు పోటుగారి భాస్కర్, లాయర్ మణి,పరదేశి , విక్టోరియా, వెదురుకుప్పం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమేష్, రాష్ట్ర ఓబిసి కాంగ్రెస్ పార్టీ మెంబర్ సుబ్బరాయులు, నేతలు ప్రభాకర్, జ్యోతినాథ్ ,కుప్పం పళని, మురుగన్, రంగస్వామి పాల్గొన్నారు.

ఎస్సివి నాయుడు ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్ సి వి నాయుడు సూళ్లూరుపేట నియోజకవర్గం పెళ్లకూరు మండలంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాలని స్థానిక నాయకుల ఒత్తిడితో ఎస్ సి వి నాయుడు రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడుతోనని బావించి ఇటీవల దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో సమావేశమై చర్చలు జరిపారు. తెలుగుదేశం పార్టీలో అధికారికంగా చేరే ముందు సూళ్లూరుపేట, సత్యవేడు, వెంకటగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలులో నాయకులు కార్యకర్తలు తో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి ప్రజల ఆశీస్సులు తీసుకొని పార్టీలో చేరాలని ఎస్సివి నాయుడు నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు నియోజకవర్గాల వారీగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజల ఆశీస్సులు పొందేందుకు వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తాను ఆది నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేయోభిలాషి అని, అయితే 2004లో నాడు శ్రీకాళహస్ నియోజక వర్గ ప్రజల అభీష్టం మేరకు ఎమ్మెల్యేగా పోటీ చేయాల్సి రావడంతో నాడు పార్టీ ప్రజల మన్నలు ఉన్నప్పటికీ టికెట్ నిరాకరణతో పార్టీని వీడి కాంగ్రెస్లో చేరాల్సి వచ్చిందని వివరించారు. రాష్ట్ర విభజన అనంతరం తదుపరి తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ శ్రేయోభిలాషిగా పార్టీలో గెలిచే వారికి టికెట్లు ఇవ్వకుండా ప్రజల అభిష్టానిక అనుగుణంగా నిర్ణయాలు లేకపోవడం వలనే వైసీపీకి వెళ్లాల్సి వచ్చిందని, ప్రస్తుత పరిస్థితులు లో మళ్లీ చంద్రబాబు నాయుడు సీఎం అయితే తప్ప రాష్ట్ర భవిష్యత్తు బాగుపడదు అన్న ఉద్దేశంతోనే మళ్లీ తెలుగుదేశం పార్టీకి రావాలన్నా మీ అందరి కోరిక మేరకు చంద్రబాబు నాయుడు కలిసి చర్చలు జరిపామని తెలిపారు. అందరూ నిండు మనసుతో దీవిస్తే మళ్లీ పార్టీలోకి వచ్చి పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నెలవల సుబ్రహ్మణ్యం, పరసారత్నం మాట్లాడుతూ ఎస్సివి నాయుడు తిరిగి పార్టీలో చేరి పార్టీని బలోపేతం చేసి పార్టీ విజయానికి నిర్మాణాత్మక సహకారం అందించాలని కోరారు. పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర భవిష్యత్తు మనందరి భవిష్యత్తు కోసం తెలుగుదేశంలో పార్టీ చేరాలని ఎస్ సి వి నాయుడు ను కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో పెళ్లకూరు మండలం దేశం పార్టీ అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి, , కృష్ణ యాదవ్, మాధవ నాయుడు, మురళి రెడ్డి, సుధీర్ రెడ్డి, శివ నాయుడు, నాగేందర్ రెడ్డి రామిరెడ్డి గోపాల్ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి పోలయ్య చెత్తమ్మ నాయుడు వెంకట నాయుడు, దశరథ నాయుడు, మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ నారాయణ యాదవ్, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేసిన రెడ్డెమ్మ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా డీసీసీబీ చైర్మన్ రెడ్డెమ్మ కృష్ణమూర్తి మరియు మండల పరిషత్ అధ్యక్షులు రెడ్డెప్ప చేతుల మీదుగా వేరుశెనగ విత్తన కాయలు పంపిణీ కార్యక్రమం ఆదివారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రెడ్డెప్ప ,కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వేరుశనగ విత్తన కాయలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నదని ఈ అవకాశన్నీ రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.30 కేజీల వేరుశనగ బస్తా ధర 1674 రూపాయలు అని అన్నారు. కావున మండలంలోని వేరుశెనగ విత్తన కాయలు కావాల్సిన రైతులు వారి వారి రైతు భరోసా కేంద్రాలలో తీసుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రబాలాజీ , మండల వ్యవసాయాధికారి మునికృష్ణ ,సర్పంచ్ వెంకటేష్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని వనమల దీన్నే గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మేకన జామనపల్లె గ్రామానికి చెందిన రెడ్డి ప్రసాద్ కొద్దిరోజుల ముందట అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెడ్డి ప్రసాద్ జ్ఞాపకార్థంగా గ్రామస్తులు యువత రక్తదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్తులు యువత మాట్లాడుతూ రెడ్డి ప్రసాద్ లాగా మరొకరు మరణించకూడదని ఉద్దేశంతో అనారోగ్యంగా ఉన్నవారికి అవసరానికి రక్తమందే విధంగా ఈ రక్తదానం నిర్వహించడం జరిగిందని రక్తాన్ని సేకరించిన ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేకమంది రోగులకు అందుబాటులోకి తేవడం జరుగుతుం దన్నారు.

జాతరలో ఎమ్మెల్యే వెంకటేగౌడ

విశాలాంధ్ర-గంగవరం:మండల కేంద్రంలో ఆదివారం జరిగిన గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే వెంకిటే గౌడ పాల్గొన్నారు.సందర్భంగా మండల నాయకులతో కలిసి హాజరై అమ్మవారిని దర్శనం చేసుకోని అమ్మవారి అనుగ్రహం గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగిందన్నారు.

వైభవంగా బండి కుంభాలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని చవటగుంట మహాభారత యజ్ఞం లో భాగంగా ఆదివారం బండి కుంభాలు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ క్రమం లో బ్రాహ్మణపల్లి పంచాయతీ నుండి బండి కుంభాలు సిద్ధం చేసి ఉభయ దాతలు తాతి రెడ్డి, బోజ్జా రెడ్డి, కమలమ్మ దంపతులు, జ్యోతి రెడ్డి, ప్రకాష్ రెడ్డి,కుమార్తె విజయ ఆధ్వర్యంలో తీసుకెళ్లి సమర్పించారు.

విద్యార్థులకు స్పానిష్ భాషపై శిక్షణ

విశాలాంధ్ర- చిత్తూరు: విజయం కళాశాలలోని విద్యార్థులకు స్పానిష్ భాషపై శిక్షణ ఇచ్చారు. గత ఏడాది అంతర్జాతీయ స్థాయి కలిగిన డిజర్ట్ సైడ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ దుబాయ్ వారితో విజయం కళాశాల అంగీకారం చేసుకున్నది. ఇందులో భాగంగా ఆ సంస్థ తమ ప్రతినిధులతో విజయం కళాశాల విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా స్పానిష్ భాష పై ప్రత్యేక ఇచ్చారు. ఈ భాష లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆదివారం బెంగళూరు యూనివర్సిటీకి చెందిన స్పా నీ ష్ అధ్యాపకుడు హెర్నాం డే జ్, డిజర్ట్ సైడ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ శిక్షణ నిపుణులు హమీద్ ద్వారా దుబాయ్ ప్రభుత్వం అందజేసిన ధ్రువపత్రాలను విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత తేజో మూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో ఇంగ్లీషు భాష తర్వాత వాడొక లో ఉన్నది స్పా నీ ష్ అని ఈ భాషను నేర్చుకోవడం వల్ల విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు అందుకోగలరని ఉద్దేశంతో కళాశాల ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో జర్మన్, ఫ్రెంచ్ ,అరబిక్, భాషలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమణ ప్రసాద్ ,జగదీష్ ,సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కనులపండువగా ద్రౌపదీ దేవి కళ్యాణోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని కొల్లగుం టలో వెలసిఉన్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో జరుగుతున్న వార్షిక మహాభారత ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు ఆదివారం మధ్యాహ్నం. 'అమ్మవారి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ద్రౌపదీ దేవి అమ్మవారు, ధర్మరాజులు, భీమ, అర్జున, నకుల, సహదేవ ఉత్సవ మూర్తులకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అమ్మవారి విగ్రహంతో పాటు అర్జున, భీమ, నకుల, సహదేవులు శ్రీకృష్ణ ఉత్సవ మూర్తులను మేళతాళాల నడుమ గ్రామ వీధుల్లో ఊరేగించారు. పురవీధుల ఊరేగింపు అనంతరం ఆలయ ఆవరణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పెళ్లిపందిరిలో కొలువు దీర్చి ద్రౌపదీ, ధర్మరాజుల వారి ఉత్సవ మూర్తులను పట్టు వన్న సుగంధ పష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ నేపథ్యంలో పెళ్లి మండపాన్ని సుగంధభరిత పుష్పాలు పచ్చతోరణాలతో సుందరంగా అలంకరించడంతో చూపరులను ఎంతో ఆకట్టుకొంది. వేధపడింతులు వేద మంత్రాలతో సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ అమ్మవారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. అర్చకుల వేద మంత్రాలు మంగళవాయిద్యాల నడుమ అమ్మవారి కళ్యాణం క్షేత్ర పర్వంగా సాగింది.ఈకళ్యాణోత్సవానికి అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని అమ్మవారి కళ్యాణాన్ని చూసి తరించారు. మధ్యాహ్నం భాగతారిణి సీతాలక్ష్మి హరికథా కాలక్షేపంలో భక్తులకు కనులకు కట్టినట్లుగా కళ్యాణోత్సం ఘట్టాని వివరించడం జరిగింది. కళ్యాణోత్సవానికి ఉభయదారులుగా గ్రామస్తులు వ్యవహరించారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వడం ఆనందంగా ఉంది

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

అంగరంగ వైభవంగా వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఆదివారం వైభవంగా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన కమిటీ చేత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ప్రమాణ స్వీకారం చేయించారు. వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్ గా జ్ఞానాంబ వారి దాస్ (మధు రెడ్డి), వైస్ చైర్మన్ లక్కమనేని శ్రీకృష్ణ, సభ్యులుగా నాదముని రెడ్డి, కన్నమ్మ, మంజుల, అంబుజా, రఘు కేశవరెడ్డి, సుబ్రహ్మణ్యం, దుర్గయ్య, హేమలత, కోటయ్య, సరస్వతి, అమరావతి, సుజాత, ముని రాజా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని, 30 సంవత్సరాలుగా బీసీలను ఓటు కోసం వాడుకొని వదిలేసిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వంది అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో హైదరాబాదు నుండి శ్రీకాళహస్తికి వచ్చిన బొజ్జల కుటుంబం పిలవని చావులకు, పిలవని పెళ్లిళ్లకు తెగ తిరిగేస్తూ దొంగ నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలందరూ కరోనా సమయంలో ఎందుకు మాకు సహాయం చేయలేదని 30 సంవత్సరాల శ్రీకాళహస్తిని పాలించిన బజ్జల కుటుంబాన్ని నిలదీయండని అన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి సన్నిధిలో ఒట్టు వేసి ఇకనుండి శ్రీకాళహస్తి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తామని చెప్పే ధైర్యం బొజ్జల కుటుంబానికి ఉందా ? అని ప్రశ్నించారు. బొజ్జల సొంత ఊరు ఉరందురు గ్రామంలో గడపగడపకు వెళ్లే ముందు వాళ్ల సొంత గ్రామాన్ని చాలా అభివృద్ధి చేసి ఉంటారని ఎక్కువగా ఊహించుకున్నాను. తీరా వెళ్లి చూస్తే అక్కడ డ్రైనేజీ లేదు, రోడ్లు కూడా మన వైసీపీ ప్రభుత్వం వేయించినదే. నియోజకవర్గం గురించి పక్కన పెట్టు ముందు నీ సొంత గ్రామాని అభివృద్ధి చేయండి. తెలుగుదేశం పార్టీ నుండి మన పార్టీకి వచ్చిన వాళ్లందరూ నాతో చెప్పింది ఒకటే, టీడీపీ కోసం గొడ్డు చాకిరి చేసిన అక్కడ సద్దికూడా కూడా పెట్టలేదు కానీ మీరు బిర్యాని పెట్టి మా సమస్యలను మీ చుట్టూ ఉన్న వాళ్ళ సమస్యలు అన్ని తీరుస్తున్నారు అన్నారు. మీలాగా ఎలక్షన్ల సమీపించటంతో వచ్చి దొంగ నాటకాలు ఆడి గెలిచిన తర్వాత ప్రజలను గాలికి వదిలేసి హైదరాబాద్ వెళ్ళిపోయే రకం కాదని, ప్రజల కోసం ఇంత సేవ చేస్తున్న నేను ఏ 2024 లో గెలిచేది అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, లోకేష్ యాదవ్, పగడాల రాజు, రత్నం రెడ్డి, నాని, జడ్పిటిసి వెంకటసుబ్బారెడ్డి, వెంకటాచలం, చిట్టి వేలు జయగోపాల్, పసల సుమతి, మున్నా, బుల్లెట్ జయశ్యామ్, చింతామణి పాండు, రమణయ్య నాయుడు, కంఠ ఉదయ్ కుమార్, కొల్లూరు హరినాయుడు, శివ, దాము, హేమంత్, కార్తీక్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులకు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకురండి

- చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : భరద్వాజతీర్థం నందు భక్తుల కోసం ఏర్పాటుచేసిన మరుగుదొడ్లు భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సూచించారు. భరద్వాజతీర్థంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు కోసం పది లక్షలతో మరుగుదొడ్లను నిర్మించారు. వీటిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ శాఖ అధికారులకు, కాంట్రాక్టర్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో భరద్వాజతీర్థంలో దేవస్థానం పది లక్షల నిధులతో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను వెంటనే పనులను పూర్తి చేసి 10రోజుల్లో లోపల భక్తులకు అందుబాటులో తీసుకురావాలని ఆదేశించారు. ఒక సంవత్సరం క్రితం ఏర్పాటు చేసిన ముళ్ళ పొదల్లో ఉన్న మురుగుదొడ్లు గుర్తించి వెంటనే ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఈ ముళ్ళ పొదలన్నిటిని శుభ్రం చేయాలని ఆదేశించారు. ఇక్కడ సుమారు పది బాత్రూములు అందుబాటులోకి వస్తే ఇక్కడికి వచ్చే భక్తులందరూ కూడా చాలా సౌకర్యంగా ఉంటుందని తెలియజేశారు. ఈ యొక్క బాత్‌రూమ్‌లు అన్నింటిని పది రోజులు లోపల పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు. వెంటనే కాంట్రాక్టర్కు ఫోన్ చేసి వెంటనే మరుగుదొడ్లు చుట్టూ ఏర్పడిన ముళ్ళపదులు శుభ్రం చేసి మరుగుదొడ్లు భక్తులకు కనపడే విధంగా పనులు పూర్తి చేయాలని రోడ్డు మార్గాన్ని కూడా ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ వేణుగోపాల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, చైర్మన్ పిఎ పసుపులేటి కామేశ్వరరావు పట్టణ ప్రముఖులు ధన, బాల గౌడ్, కళ్యాణ్, తేజ, ప్రసాద్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్యదర్శులు జిల్లా మహా సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వెంకటగిరి నియోజకవర్గ సమితి సమావేశంనాలుగు ఆరు 2023 ఉదయం 11 గంటలకు టి.వెంకయ్య అధ్యక్షతన ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వెంకటగిరిలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గారుపాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికుల కు భూమి కోసం,ఇళ్ల స్థలాల కొరకు పేదలకు సాధించ పెట్టడంలో కీలక పాత్ర పోషించింది అని అన్నారు.ఈ తరుణంలో వ్యవసాయ కార్మిక సంఘం శాఖ మహాసభలో,మండల మహాసభలో, నియోజకవర్గ మహాసభలో, జిల్లా మహాసభలో ,ఆగస్టు 15వ తేదీ కల్లా మహాసభ జరుపుకొని నూతన న్యాయకత్వం ఎన్నుకోవలసింది అని వెంకటగిరి నియోజకవర్గ మహాసభ జూలై 9 వెంకటగిరిలో జరపాలి అని అనంతరం గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ భూములను గుర్తించి భూమి పోరాటానికి సమాయత్తం కావాలి అని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పల్లెపాటి.బాలకృష్ణయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించే భూమి, ఇళ్ల స్థలాలుతదితర పోరాటాలకి పార్టీ ముందు ఉంటుంది అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ దళిత హక్కుల పోరాట సమితి తిరుపతి జిల్లా కార్యదర్శి చిన్నం. కాలయ్య గారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు నిర్వహించే భూమి కోసం,భుక్తి కోసం, సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం, దున్నేవారికెభూమి కావాలి అని నిర్వహించే పోరాటాలకు దళిత హక్కుల పోరాట సమితి వ్యవసాయ కార్మికులకు అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికుల సంఘం నాయకులు సిపిఐ పట్టణ కార్యదర్శి డి. శివకుమార్,కచేపల్లి. అంకయ్య, ఎం.సుబ్బారావు, బుజ్జయ్య, రమణయ్య, రామయ్య ,తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర -ఓజిలి: మండలంలోని మాచవరం సచివాలయం పరిధిలో కొందాం పంచాయతీ , ఏనుగు వాడ, కుందాం రాజుపాలెం తదితర గ్రామాలలో సూళ్లూరుపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన నవరత్నాల హామీలను అమలు చేశారని ఆయన తెలియజేశారు. రైతులకు, ప్రజలకు, విద్యార్థులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఆయన ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలే ఆయనకు శ్రీరామరక్ష అన్నారు. అంతకు మునుపు వైసిపి నాయకులు ఎద్దుల రాజారాం రెడ్డి దంపతులు, ఈశ్వర్ రాజు రామచంద్ర రాజు, వైసిపి మహిళా నాయకురాలు ప్రవీణ వారి ఆధ్వర్యంలో సంజీవయ్యకు పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తిరుమల పూడి గ్రామంలో కూడా సర్పంచ్ గోపాలయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాలలో వైసిపి నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, బాబు రెడ్డి, ముమ్మడి సుబ్బారావు, ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, ఎంపీడీవో రజినీకాంత్ వివిధ శాఖ అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు

బోట్ షికారును ప్రారంభించిన కిలివేటి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణం లో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో ఈ నెల 8 నుండి ప్రారంభం కానున్న తిరునాళ్ళను పురస్కరించుకొని బోట్ షికారు ను ఏర్పాటు చేశారు. కాళంగి నదిలో ఏర్పాటు చేసిన బోట్ షికారును ఆదివారం కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. ప్రారంభం అనంతరం ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి, ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి,ట్రస్ట్ సభ్యుడు ముప్పాళ్ల చంద్ర శేఖర్ రెడ్డి కొద్ది సేపు కాళంగి నదిలో బోట్ షికారు చేశారు, తిరునాళ్ళకు వచ్చిన భక్తులకు ఆహ్లాదం కలిగించడం కోసం కాళంగి నది లో బోట్ షికారు ఏర్పాటు చేయడం జరిగిందని ,ఇప్పుడు ఉన్న మూడు బోయల తో పాటు మరో రెండు స్పీడ్‌బోట్‌లను కూడా రప్పించడం జరుగుతుందని ఈ సందర్భముగా చైర్మన్ తెలియజేసారు.

మైనింగ్ మాఫియా - తవ్వకాల్లో నిబంధనలకు నీళ్లు

తమిళనాడుకు అక్రమంగా తరలింపు - ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

విశాలాంధ్ర-తొట్టంబేడు : చట్టం వారికి చుట్టం. వారు చెప్పిందే శాసనం. అధికారం వారికి అండగా ఉంది. అందుకే వారిని అడిగే వారే లేరు. నిబంధనలు తుంగలో తొక్కేస్తున్నారు. కంకర, దుమ్ము అక్రమంగా తమిళనాడుకు తరలిస్తున్నారు. పన్ను ఎగవేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ప్రశ్నించే అధికారుల నోళ్లకు తాళం వేస్తున్నారు. ఒత్తిళ్లు తట్టుకోలేక కొంతమంది అధికారులు రాజీ పడిపోతున్నారు. మైనింగ్ మారాజులు అక్రమ మార్గంలో సంపాదించిన సొమ్ముతో రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు. తూర్పు మండలాలైన శ్రీకాళహస్తి, తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం, సత్యవేడు, పిచ్చాటూరు, నగరి, పుత్తూరు మండలాల్లో పలు క్వారీలు ఉన్నాయి. క్వారీల నిర్వహణకు మైనింగ్ శాఖ నుంచి అనుమతులు పొందాలి. అధికారులు అనుమతించిన ప్రాంతంలో మాత్రమే క్వారీలు నిర్వహించాలి. ఆ పరిధి కూడా దాటరాదు. కొంతమంది తమ సొంత అవసరాల కోసం క్వారీలు నిర్వహించేందుకు అనుమతులు పొందుతున్నారు. మరికొంతమంది వ్యాపారం కోసం అనుమతులు తీసుకుంటున్నారు. అనుమతులు పొందిన క్వారీ యజమానులు నిబంధనలకు నీళ్లు చల్లుతున్నారు. నిర్దేశించిన ప్రాంతంలో కాకుండా క్వారీలు మరింత విస్తరించి తవ్వకాలు చేస్తున్నారు. ఇక లోతు విషయంలో కూడా నిబంధన పాటించడం లేదు. పరిమితికి మించి లోతు తవ్వుతున్నారు. ఇలా చేయడం వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోంది. ఆ ప్రాంతాల ప్రజలు రోగాల బారిన పడుతూ అర్ధంతరంగా తనువులు చాలిస్తున్నారు. జోరుగా అక్రమ వ్యాపారం తూర్పు మండలాల్లో క్వారీల నిర్వాహకులు అక్రమ వ్యాపారం జోరుగా చేస్తున్నారు. కొంతమంది తమ సొంత అవసరాల కోసం కంకర తయారు చేసుకోవడానికి అనుమతులు పొందారు. అయితే వీరు ఈ నియమం పాటించడం లేదు. కంకర, దుమ్ము బయట వ్యక్తులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. క్వారీల్లో 40మి.మీ., 20మి.మీ., 12మి.మీ., 6మి.మీ. లతో కంకర తయారు చేస్తున్నారు. 40మి.మీ., 20మి.మీ., కంకరను మన జిల్లాలోనే విక్రయిస్తున్నారు. అయితే 12మి.మీ., 6మి.మీ., కంకరను అందులో వచ్చే దుమ్మును తమిళనాడుకు తరలిస్తున్నారు. ఈ కంకర తమిళనాడుకు తరలించడానికి వీరికి ఎలాంటి అనుమతులు లేవు. తమిళనాడులో ఇసుక తవ్వకంపై నిషేధం ఉంది. ఈ స్థానంలో కంకర దుమ్ముతో రోబో ఇసుకను తయారు చేస్తున్నారు. దీంతో కంకర దుమ్ముకు తమిళనాడులో బాగా గిరాకీ ఉంది. తూర్పు మండలాల నుంచి తమిళనాడుకు రోజుకు సగటున వంద లారీల వరకు కంకర, దుమ్ము తరలిస్తున్నారు. కంకర దుమ్ము 6మి.మీ., 12మి.మీ., కంకరను తరలించడానికి క్వారీల నిర్వాహకులు ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించడం లేదు. ఇలా చేయడం వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. కంకర, దుమ్ము పెద్ద ఎత్తున తమిళనాడుకు తరలి పోతున్నా... అధికార యంత్రాగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. కంకర దుమ్ము ప్రస్తుతం ఈ ప్రాంతంలో యూనిట్ రూ.1500కు పైగా పలుకుతోంది. తమిళనాడులో అయితే యూనిట్ ధర రూ.2వేలు దాటుతోంది. ప్రభుత్వానికి పన్ను ఎగవేత క్వారీల నిర్వాహకులు చాలా మంది ప్రభుత్వానికి పన్ను చెల్లించడం లేదు. నిబంధనల ప్రకారం క్యూబిక్ మీటరుకు సుమారు రూ.100 వరకు పన్ను చెల్లించాల్సి ఉంది. ఇందుకు బదులుగా మైనింగ్ శాఖ వారు బిల్లులు ఇవ్వాలి. కంకర బయట ప్రాంతాలకు తరలించే సమయంలో ఈ బిల్లులను సంబంధిత లారీల డ్రైవర్లకు అందజేస్తారు. ఎవరైనా లారీని పట్టుకుంటే ఈ బిల్లులు చూపాల్సి ఉంటుంది. అయితే క్వారీల నిర్వాహకులు ఎలాంటి బిల్లులు లేకుండానే అక్రమంగా కంకర, దుమ్ము బయట ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా చేయడం వలన ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పడుతోంది. అనుమతులు లేక పోయినా మైనింగ్ శాఖ వారు ఆరు నెలలకు పైగా పాత క్వారీల నిర్వహణకు పర్యావరణ అనుమతులు ఇవ్వలేదు. ఈ అనుమతులు ఉంటేనే క్వారీలు నిర్వహిచాలి. అయితే అనుమతులు లేక పోయినా క్వారీలు ఇష్టా రాజ్యంగా నిర్వహిస్తున్నారు. కొంతమంది కొత్త క్వారీల నిర్వహణకు అనుమతులు పొందారు. వాటిని పక్కన పెట్టి... పాత వాటినే నిర్వహిస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఇందుకు కారణం వారికి మామూళ్లు ముట్టడమేనని ఆరోపణ ఉంది. బ్లాస్టింగ్ లో నిబంధనలకు నీళ్ల క్వారీల బ్లాస్టింగ్ చేయడానికి తప్పకుండా అనుమతులు ఉండాలి. లైసెన్సు ఉన్న వారు మాత్రమే క్వారీల్లో బ్లాస్టింగ్ చేయాలి. అయితే చాలా క్వారీల్లో ఈ నిబంధన పాటించడం లేదు. లైసెన్సు లేక పోయినా బ్లాస్టింగ్ చేస్తున్నారు. ఏదైనా సమస్య ఉత్పన్నమైనపుడు లైసెన్సు ఉన్న వారిని ముందుకు తీసుకు వస్తున్నారు. చాలా కాలంగా ఈ తతంగం జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇక పరిమిత లోతులోనే బ్లాస్టింగ్ చేయాలి. అయితే పరిమితికి మించి బ్లాస్టింగ్ చేయడం వలన భూకంపం వచ్చినట్లుగా భూమి దద్దరల్లి పోతోంది. ఈ కారణంగా క్వారీలకు సమీపంలో ఉన్న పల్లెల్లోని ఇళ్లు కూడా దెబ్బ తింటున్నాయి. గోడలు బీటలు వారి పోతున్నాయి. అంతేగాకుండా పల్లెల్లో ఇళ్ల మీద... బడులు మీద రాళ్లు పడుతున్నాయి. తొట్టంబేడు మండల పరిధిలోని దిగువ సాంబయ్య పాళెం, బీడీ కాలనీ, శ్రీరామ్ కాలనీ... బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని చల్లమాంబపురం, రెడ్డిగుంటబాడవ ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఉంది. అనుమతులు ఒక చోట... తవ్వేది మరోచోట కొంతమంది క్వారీల నిర్వాహకులు అనుమతులు ఒకచోట పొంది... మరోచోట క్వారీలు తవ్వుతున్నారు. రికార్డుల్లో మాత్రం అనుమతులు పొందిన చోటే తవ్వుతున్నట్లు చూపుతున్నారు. ఇక పరిధి కూడా దాటి పోతున్నారు. తమకు కేటాయించిన స్థలం కంటే ఎక్కువ ఎక్కువ తవ్వేస్తున్నారు. మరికొంతమంది కొత్త క్వారీలు అనుమతి పొంది... పాత క్వారీల్లో తవ్వకాలు చేస్తున్నారు. చాలా క్వారీల్లో పరిమితికి మించి లోతు తవ్వేశారు. ఈ విషయం మైనింగ్ అధికారులకు కూడా తెలుసు. అయినా వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మైనింగ్ అధికారుల లాలూచీ...? క్వారీల నిర్వాహకులతో మైనింగ్ అధికారులు కొంతమంది లాలూచీ పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమ మైనింగ్ ఆపేందుకు అధికారులు దాడులు నిర్వహించాల్సి ఉంటుంది. అక్రమంగా కంకర, దుమ్ము, తరలించే లారీలను సీజ్ చేయాల్సి ఉంది. అయితే దాడులు చేసే సమయంలోనే కొంతమంది క్వారీల నిర్వాహకులకు అధికారుల నుంచి ముందుగానే సమాచారం వస్తోంది. తాము దాడులకు వస్తున్నామని... జాగ్రత్తలు తీసుకోవాలని సమాచారం ఇచ్చేస్తున్నారు. దీంతో క్వారీల నిర్వాహకులు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక కొంతమంది నిర్వాహకులు మైనింగ్ శాఖ అధికారులకు నెలసరి మామూళ్లు ముట్ట చెబుతున్నారనే బలమైన ఆరోపణ ఉంది. ఇలా నెలసరి మామూళ్లు చెల్లించే క్వారీలకు చెందిన వాహనాలను మైనింగ్ శాఖ వారు పట్టించుకోవడం లేదు. నెలసరి మామూళ్లు చెల్లించని క్వారీలకు చెందిన వాహనాలను మాత్రమే సీజ్ చేస్తున్నారనే ఆరోపణ ఉంది. ఉన్నతాధికారులైనా స్పందించి మైనింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

కోలాహలంగా చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నీ

- హెూరాహెూరీగా పాకాల మండల స్థాయి ఫైనల్స్ పోటీలు - విన్నర్స్ గా ఇరంగారి పల్లి జట్టు - రన్నర్స్ గా పాకాల జట్టు - రూ.2.50లక్షలు నగదు బహుమతులు అందజేత - విజేతలకు ట్రోఫీలు బహుకరించిన టీటీడీ ఈవో ధర్మారెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత యువతను సంఘటితం చేసి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నీ తుది దశకు చేరుకుంది. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఇప్పటికే ఐదు మండలాలు ఫైనల్స్ కు చేరుకోగా తిరుపతి రూరల్ మండలం మాత్రం సెమీ ఫైనల్స్ చేరుకుంది. విజేతగా ఇరంగారి పల్లి జట్టు మండలం స్థాయి పోటీల్లో పాకాల మండలం నుంచి హిట్ మెన్ ఎలెవన్స్ జట్టు (ఇరంగారిపల్లి), మున్నా ఎలెవన్స్ (పాకాల) జట్టులు ఫైనల్స్ లో తలపడగా విజయం కోసం హెూరాహెూరీగా తలపడ్డారు. 15 ఓవర్లకు పాకాలకు చెందిన మున్నా ఎలెవన్స్ జట్టు 10 పరుగులు సాధించి ఆల్ అవుట్ అవగా ఇరంగారిపల్లికి చెందిన హిట్ మెన్ ఎలెవన్స్ జట్టు 9 ఓవర్లు 3 వికెట్లు నష్టానికి 71 పరుగులు సాధించి విజేతగా నిలిచింది. అలాగే దామల చెరువు హై స్కూల్ గేటు జట్టు 3వ స్థానంకు, జీజీపీ ఎలెవన్స్ జట్టు 4వ స్థానంకు చేరింది. ఈ పోటీల్లో బెస్ట్ బ్యాట్స్ మెన్ గా మనోజ్, బెస్ట్ బౌలర్ గా సద్దాం, బెస్ట్ ఆల్ రౌండర్ గా జయరాం లు బహుమతులు సాధించారు

ట్రోఫీలు అందించిన టీటీడీ ఈవో ధర్మారెడ్డి

చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో పాకాల మండలం విజేతగా నిలిచిన ఇరంగారిపల్లి, రన్నర్స్ గా నిలిచిన పాకాల జట్టులకు టీటీడీ ఈవో ధర్మారెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు ట్రోఫీ లను అందించారు. కష్టపడి ఫైనల్ కప్ సాధించిన క్రీడాకారులు కేరింతలు పెట్టి మైదానంలో సందడి చేశారు. విజేతలకు ట్రోఫీలతో పాటు మొదటి బహుమతిగా ఇరంగారిపల్లి జట్టుకు ఒక లక్ష రూపాయలు, పాకాల జట్టుకు రూ.75వేలు, 3వ స్థానంలో నిలిచిన దామలచెరువు జట్టుకు రూ.50వేలు, 4వ స్థానంలో గానుగపెంట జట్టుకు రూ. 25వేలు మొత్తం రూ.2.50 లక్షలు నగదు బహుమతులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు అందించారు.3, 4 స్థానాలతో నిలిచిన జట్లు ఇవీ..చిన్నగొట్టిగల్లు మండలం చిన్నగొట్టిగల్లు సీఎస్ కె జట్టు 3వ స్థానంకు, ఎగువూరుకు చెందిన బాబీ ఎలవెన్స్ జట్టు 4వ స్థానంకు రామచంద్రా పురం మండలం నుంచి కొత్త వేపకుప్పం నుంచి వీవీకే ఎలవెన్స్, నడవలూరు ఎలవెన్స్ జట్లు మూడు, నాలుగు స్థానాలకు చేరుకున్నాయి. చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన తొండవాడ గ్లాడియేటర్స్ జట్టు మూడవ స్థానం, రాయలపురం నుంచి రాయల్ ఎలెవన్స్ జట్టులు నాలుగవ స్థానాలకు చేరాయి. కాగా తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి, దుర్గ సముద్రం జట్టుల మధ్య జరిగిన క్వార్టర్స్ ఫైనల్స్ లో పెరుమాళ్లపల్లి జట్టు గెలిచింది.

వినికిడి మిషన్ వితరణ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : చిరంజీవి సేవ సంఘం జనసేన నాయకులు వల్లూరు రాజ ఆధ్వర్యంలో వినికిడి పరికరం వితరణ చేశారు. ఆబాక గ్రామానికి చెందిన రొండ్ల మహేష్ పుట్టుకతో వినికిడి లోపం ఉన్న విషయం వారి కుటుంబ సూళ్లూరుపేట చిరంజీవి సేవా సంఘం అధ్యక్షుడు మాబాషా దృష్టికి తీసుకు రావడంతో జనసేన పార్టీ నాయకులు వల్లూరు రాజ చేతులు మీదుగా ఈరోజు మహేష్ కు వినికిడి పరికరం అందజేసినారు . ఈ కార్యక్రమంలో హరిబాబు, కళ్యాణ్,బాను, కిరణ్ , మరియు జన సైనికులు,యువత,స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

దేవల మహర్షి జయంతి

దేవాంగ సంఘం దుస్తులు పంపిణి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట లో దేవాంగ సంఘం అధ్వర్యంలో ఆదివారం దేవల మహర్షి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కిలివేటి సంజీవయ్య చేతులు మీదుగా దేవల మహర్షి చిత్ర పటానికి పూలువేసి హారతి ఇచ్చారు,అనంతరం మన్నెముద్దు శ్రీనివాసులు,మన్నెముద్దు పద్మజ అద్వర్యం లో మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు (పంచ,టవలు) పంపిణి చేశారు, ఈ కార్యక్రమం లో మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ,కౌన్సిలర్ పముజుల విజయలక్ష్మి, కాళహస్తి బాబురావు,హనుమాన్ ఆలయం చైర్మన్ ఐతా శ్రీధర్, అలవల సురేష్, మునిరాజా,గోగులు తిరుపాల్,కాకి శ్రీరామమూర్తి, భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో వేడుకగా ముగిసిన జ్యేష్ఠాభిషేకం

- స్వర్ణ కవచం లో మెరిసిన దేవదేవుడు

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం ఆదివారంతో ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్ప స్వామివారు బంగారు కవచంలో పునః దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు.ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హెూమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపన తిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనం ఇచ్చారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, విజివో బాలి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న చదవాలమ్మ ఆలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరిశీలించారు.ఇటీవల సత్యవేడులో జరిగిన గంగమ్మ జాతర విజయవంతమైన నేపథ్యంలో జాతర కార్యనిర్వాహక సభ్యులు పలువురు ఆదివారం చదవాలమ్మా ఆలయం వద్ద పొంగళ్ళు పెట్టారు.ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,బెల్ట్ రమేష్,సెంథిల్ కుమార్,సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులతో కలిసి నిర్మాణంలో ఉన్న చదవాలమా ఆలయాన్ని పరిశీలించడం జరిగింది.

రైల్వే స్టేషన్‌లో మజ్జిగ చలివేంద్రం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రైల్వే జంక్షన్ లో ఆదివారం రొటేరియన్ హరినాథ్ రెడ్డి దాతృత్వంతో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. సుమారు 300 మంది ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్, విజయవాడ రైల్వే డివిజన్ డీఆర్ యూసీసీ సభ్యులు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్, రైల్వే స్టేషన్ మేనేజర్ పి. వెంకటేశ్వరరావు, రైల్వే హాస్పిటల్ డాక్టర్ సుందర్ కుమార్, రైల్వే ఆర్పీఎఫ్ సీఐ లక్ష్మీనారాయణ, రైల్వే కమర్షియల్ ఇన్ స్పెక్టర్ ఆరేటి వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా ప్రయాణికులకు మజ్జిగ అందించారు. ఈ కార్యక్రమంలో దాత, రొటేరియన్ హరినాథ్ రెడ్డి, రొటేరియన్ ప్రజేంద్ర రెడ్డి, శ్రీనివాసులురెడ్డి రెడ్డి, రైల్వే టీటీ విశ్వనాద్, రొటేరియన్స్, రైల్వే సిబ్బంది బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఏరువాక పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. విత్తనాలు, పనిముట్లు రాయితీపై రైతులకు అందజేసే వారన్నారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసేదన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక రైతులను పూర్తి విస్మరించిందన్నారు. రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం మానేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే అన్నదాతను ఆదుకుంటుందన్నారు. రైతులు అందరూ టీడీపీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చల పతినాయుడు, దశరథాచారి, చెంచయ్యనాయుడు, గోపీనాథ్, పోలూరు శ్రీనివాసులురెడ్డి, ఈశ్వరరెడ్డి, ఉమేష్ రావు, కన్నావరం హరిబాబు, దారా పాండు, కృష్ణమనాయుడు, చుక్కల రమేష్, తీర్థం వేంకటేశ్వర్లు, మణి తదితరులు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లులో వైభవంగా గంగజాతర

మొక్కులు చెల్లించుకున్న పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం, ఎగువూరులో గంగజాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ జాతర ఉత్సవాల్లో తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పాల్గొన్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అంతకు ముందు స్థానిక టీడీపీ నాయకులు దుశ్యాలవతో పులివర్తి సుధారెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. పాడి పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, దుష్టశక్తుల భారీ నుంచి గ్రామాన్ని రక్షించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. సకాలం లో వర్షాలు కురిసి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ నాయకులు కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి జగనన్నకే సాధ్యం: కిలివేటి

విశాలాంధ్ర - పెళ్లకూరు :మండలంలోని బంగారం పేట గ్రామ సచివాలయ పరిధిలోని మోదుగులపాలెం, ఊటీపూడి గ్రామాల నందు ఆదివారం ఎంపీపీ పోలంరెడ్డి. శేఖర్ రెడ్డి, జెడ్పిటిసి నను ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో ఎస్ డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి .సత్యనారాయణరెడ్డి ,సూళ్లూరుపేట శాసనసభ్యులు మరియు టీటీడీ బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య అధ్యక్షతన మండల నాయకులు కార్యకర్తలతో కలిసి గడపగడపకు వెళ్లి ఇప్పటివరకు ప్రతి కుటుంబము ప్రభుత్వము ద్వారా పొందిన ప్రయోజనాలను వాటి ద్వారా వారికి ఎంత జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయో తెలియజేశారు. ఇలాంటి అభివృద్ధి కొనసాగాలన్న ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్న మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎం సోమశేఖర్ రెడ్డి, ఎం సుధాకర్, వి.మోహన్ ,జి శ్రీనివాసులు రాజు, నరేష్, భాస్కర్, అమర్నాథరెడ్డి, కె వీర కుమార్ ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా కక్షిదారుడైన బ్రాంచ్ మేనేజర్ హిర నందిని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రై.లి., తిరుపతి బ్రాంచ్ వారి బ్రాంచ్ మేనేజర్ సూచనలమేరకు ఇచ్చిన టోగట్టా ప్రకారం తిరుపతి టౌన్, తిరుపతి జిల్లా, ఎస్.త్యాగరాజు తండ్రి వి.యం.షణ్ముగం, గిడ్డంగి వీధి, తిరుపతిలో కాపురంముండు ఎస్.త్యాగరాజుకి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి లింక్ డాక్యుమెంట్ నెం. 1326/2009, తేది:09-06-2009, ఇళ్ళు మారుతుండగా స్థిరాస్తికి సంబంధించి లింక్ డాక్యుమెంట్ దారిపోయినవి. సదరు డాక్యుమెంట్స్ ఎంత వెతికినను దొరకలేదు. సదరు విషయమై 01-05-2023న తిరుపతి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు ఫిరియాదు చేయబడినది. సదరు పోలీసువారు నాట్ ట్రేసబుల్ సర్టిఫికేట్ ఇచ్చియున్నారు. సదరు డాక్యుమెంట్స్‌ద్వారా సి.అంజప్ప ఈ క్రింది షెడ్యూలుపై సకలు పత్రము ద్వారా లోన్ మంజూరు చేయుటలో ఎవ్వరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఏడు రోజులలోగా మీకు గల అభ్యంతరములను వ్రాతపూర్వకముగా తెలియపరచవలసినది. లేని ఎడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి లోను మంజూరు చేయబడును.

షెడ్యూలు : చిత్తూరు డి., శ్రీబాలాజి రి.డి., తిరుపతి, చంద్రగిరి సబ్ డి., రామచంద్రాపురం మండలం, నెం.14, చుట్టుగుంట రామాపురం గ్రామ లెక్కదాఖలా, గ్రామకందం సర్వేనెం. 70.

నగరం సునీల్ కుమార్, అడ్వకేట్, తిరుపతి.